www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 273 | శనివారం, 28 ఫిబ్రవరి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 273 | SATURDAY, FEBRUARY 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## పాకిస్థాన్ బోర్డర్‌లో హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించిన రాష్ట్రపతి ముర్ము



2లో..



ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. సంజయ్ దత్‌ను కలవడం ఆనందంగా ఉందని, ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు.



ఏపీ సిఎం చంద్రబాబు నాయుడును క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కలిసారు. అయనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు. వచ్చే నెల 5న హైదరాబాద్‌లో జరగనున్న సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.



ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌లో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే మొట్టమొదటిసారిగా జీఐ ఆన్ వీల్స్ జీఐ ద్వారా గుర్తించిన సాంస్కృతిక, కళాత్మక చిత్రాలతో రూపొందించిన బస్సులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ.నాగిరెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



## చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధానార్చకుడు సౌందర రాజన్ కన్నుమూత

- సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం..
- ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర..
- ఆలయం రెండు రోజుల పాటు మూసివేత

2లో..



## కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధిపై సిఎం స్పెషల్ ఫోకస్

- శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- క్యూర్ పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి
- హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలి
- మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష
- మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం కీలక హామీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ (శుక్రవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. CURE పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికెట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ మిగతా 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్, కవితకు క్లీన్‌చిట్

- కడిగిన ముత్యంలా బయటకు వచ్చాను.. న్యాయవ్యవస్థపై నమ్మకం నిలబడింది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 23 మందికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం క్లీన్ చీట్ లభించింది. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఈ కేసులో కవితపై సీబీఐ అభియోగాలకు సంబంధించి సరైన ఆధారాలు లేవని కోర్టు అభిప్రాయపడింది. దాంతో రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సొంతంగా పార్టీ పెట్టకపోతే, మరో కీలక పార్టీలో చేరి తెలంగాణ ప్రయోజనాల కోసం తన పోరాటం కొనసాగిస్తారని సైతం వినిపిస్తోంది. ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ సంచలన ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న వారిపై సిబిఐ నమోదు చేసిన మిగతా 2లో..



## నరేంద్ర మోదీ మిషన్ విజన్ పత్రం లోగో, కవర్ పేజీల ఆవిష్కరణ

- లోగో, కవర్ పేజీలు ఆవిష్కరించిన డా.కె.లక్ష్మణ్

2లో..



## కోల్‌కత్తాలో భూ ప్రకంపనలు

బెంగాల్: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 5.0గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఇళ్లలోని సామాగ్రి కిందపడటం, కిటికీలు ఊగడంతో ప్రజలు తీవ్ర మిగతా 2లో..




## హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ: వివాదాస్పద చిత్రం ది కేరళ స్టోరీ-2 విడుదలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. సినిమా విడుదలపై విధించిన స్టేను కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేస్తూ చిత్ర బృందానికి ఊరటనిచ్చింది. దీంతో సినిమా విడుదలకు మార్గం సుగమమైంది.

### సింగిల్ బెంచ్ స్టే రద్దు చేసిన డివిజన్ బెంచ్

ముందుగా ఈ సినిమా విడుదలపై కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. సినిమా కంటెంట్‌పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తూ తాత్కాలికంగా విడుదలను నిలిపివేసింది. అయితే, ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చిత్ర నిర్మాతలు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. కేసును విచారించిన డివిజన్ బెంచ్, సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టే ఉత్తర్వులను రద్దు చేసింది. దీంతో సినిమా విడుదలకుఅడ్డంకులు తొలగిపోయాయి.

### విడుదలకు మార్గం సుగమం..

డివిజన్ బెంచ్ నిర్ణయంతో ఇప్పుడు 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేవు. సినిమా విడుదలపై తుది నిర్ణయం నిర్మాతల చేతుల్లోనే మిగతా 2లో..

## ఇది ప్రభుత్వం కాదు.. రియల్ ఎస్టేట్ కంపెనీ

- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:

జిల్లాలోని భూదాన్ భూముల్లో ఇండ్లపైకి బుల్డోజర్లు పంపించి కూల్చివేయడంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెయ్యి కోట్ల రూపాయలను గాంధీ కుటుంబానికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశాడని.. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు రెడీ చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొడుతూ.. హైదరాబాద్‌లో తన రెండో ప్యాలెస్ మిగతా 2లో..






## తెలంగాణ చైతన్యం ఏమైంది?

- బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది
- మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

2లో..



## ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ పడుతుంటే కూల్చడంలో రేవంత్ పోటీ పడుతున్నారు?

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2లో..

సంపుటి: 1 సంచిక: 273 వార్త వేదిక సూర్య || శనివారం, 28 ఫిబ్రవరి, 2026 ||

## కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధిపై

# సీఎం స్పెషల్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక హామీ**

మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే, లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవటా నికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.



సీఎం రేవంత్‌తో మావోయిస్టు అగ్రనేతలు భేటీ

సచివాలయానికి చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో భేటీ అయ్యారు. దేవ్జీ, మల్లా రాజిరెడ్డి, చంద్రన్న, సుజాతక్క, దామోదర్, నూనె నరసింహారెడ్డితో సమావేశం అయ్యారు. వీరంతా ఇటీవల తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు కేకే, డీజీపీ శివధర్రెడ్డి, ఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వం కాదు.. రియల్ ఎస్టేట్ కంపెనీ

(మొదటి పేజీ తరువాయి)

కట్టుకుంటున్నాడని విమర్శించారు.పేదల ఇండ్లు పెకిలించి వేస్తూ.. మరో పక్క తన కోటకు గోడలు కట్టడానికే కేవలం తొమ్మిది కోట్లు ఖర్చు చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై కేటీఆర్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క మూడో ఇంటిని కట్టుకుంటున్నాడని.. పొంగులేటి పదో కంపెనీ పెట్టి కమీషన్లు వెనకేసుకుంటున్నాని విమర్శించారు. పేదల జీవితాలను మాత్రం రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం కాదు, రియల్ ఎస్టేట్ కంపెనీ.. వీళ్ళు మంత్రులు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అని విమర్శించారు.

## కోల్‌కత్తాలో భూ ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

భయాందోళనకు లోనయ్యారు. భూమి కంపించిన ప్రాంతాల్లో ప్రజలు ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీశారు.నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ నివేదిక ప్రకారం, ఈ భూకంప కేంద్రం పొరుగు దేశమైన బంగ్లాదేశ్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బంగ్లాదేశ్ లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూ అంతర్భాగంలో సుమారు 10 నుండి 20 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించడం వల్ల దీని ప్రభావం బంగ్లాదేశ్తో పాటు సరిహద్దు ప్రాంతం అయిన పశ్చిమ బెంగాల్లోని కోల్కతా, హౌరా, ఉత్తర, దక్షిణ 24 పరగణాల జిల్లాలపై పడింది.డార్జిలింగ్లో భూప్రకంపనలు రావడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చారు. బెంగాల్లోనూ కోల్కతా సహా పలుచోట్ల భూకంపం ప్రభావం కనిపించింది. అధికారులు అప్రమత్తమై ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని, వదంతులు వ్యాప్తి చేయవద్దని సూచించారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధానార్చకుడు సౌందర రాజన్ కన్నుమూత

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు బాలాజీ ఆలయానికి ఆధ్యాత్మిక గుర్తింపు తీసుకొచ్చిన ప్రముఖ అర్చకులు, పండితులు డా. ఎమ్.వి. సౌందర రాజన్ (MV Soundararajan) (90) ఈరోజు (శుక్రవారం) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చిలుకూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో ఆధ్యాత్మిక వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

**సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం..**

సౌందర రాజన్ మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఓ గొప్ప విద్యావేత్తగా, ఆధ్యాత్మిక నాయకుడిగా సమాజానికి సేవలు అందించారని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని సీఎం పేర్కొన్నారు. చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర..**

సౌందర రాజన్ చిలుకూరు బాలాజీ ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా ప్రసిద్ధి చెందారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆయన తన జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక సేవలకు అంకితం చేశారని అన్నారు. చిలుకూరు బాలాజీ ఆలయం నేడు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడానికి ఆయన విశేష కృషి చేశారని చెప్పుకొచ్చారు. భక్తుల్లో విశ్వాసం పెంపొందించడంలో, ఆలయ సేవలను పారదర్శకంగా నిర్వహించారని తెలిపారు. చిలుకూరు బాలాజీ ఆలయాన్ని 'వీసా బాలాజీ'గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయడంలో ఆయన పాత్ర విశేషమని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

**ఆలయం రెండు రోజుల పాటు మూసివేత..**

సౌందర రాజన్ మృతి నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయాన్ని ఫిబ్రవరి 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు మూసివేయాలని ఆలయ నిర్వాహకులు నిర్ణయించారు. ఈ రెండు రోజుల పాటు భక్తులకు దర్శనం ఉండదని తెలిపారు. అనంతరం ఆలయాన్ని తిరిగి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఆలయాన్ని రెండు రోజుల పాటు మూసివేయడం ద్వారా ఆయనకు గౌరవ నివాళి అర్పిస్తున్నామని ఆలయ నిర్వాహకులు వివరించారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్, కవితకు క్లీన్‌చిట్

(మొదటి పేజీ తరువాయి)

అభియోగాలన్నిటిని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. సీబీఐ సహా దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన ఛార్జిషీటులో నిందితులు తప్పు చేశారని నిరూపించడానికి తగిన సాక్ష్యాధారాలు లేవని న్యాయమూర్తి స్ప ష్టం చేశారు. దాదాపు మూడేళ్లపాటు కొనసాగి న ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో కోర్టు తీర్పు కవితకు బిగ్ రిలీఫ్ అని చెప్పవచ్చు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న మిగతా 22 మంది నిందితులకు కూడా ఈ ఉత్తర్వులతో ఊరట లభించినట్లయింది. రాజకీయంగా కూడా ఈ పరిణామం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్గా మారింది. కోర్టు తీర్పు అనంతరం పలువురు కవిత నివాసానికి చేరుకుని ఆమెకు అభినందనలు తెలిపారు.అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత కల్వకుంట్ల, కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, అరుణ్ రామచంద్ర పిళ్ళై, మూత గౌతం, సమీర్ మహేంద్రు, అమన్దీప్ సింగ్ దాల్, అర్జున్ పాండే, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రా రెడ్డి, రాజేష్ జోషి, దామోదర్ ప్రసాద్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ కుమార్ సింగ్, చన్‌ప్రీత్ సింగ్ రాయట్, దుర్గేష్ పాఠక్, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ చాంద్ మథుర్.అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న కొత్త మద్యం పాలసీని అమల్లోకి తీసుకువచ్చింది. అయితే, ఈ విధానం ద్వారా అవకతవకలు, స్కామ్ జరిగిందని ఆరోపణలు రావడంతో, 2022 సెప్టెంబరు చివరి నాటికి ఢిల్లీ ప్రభుత్వం ఆ పాలసీని వెనక్కి తీసుకుంది. ఈ మధ్య కాలంలోనే మద్యం లైసెన్సుల కేటాయింపులో, ఎక్సైజ్ పాలసీ సవరణలో భారీ అక్రమాలు జరిగాయని, ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) నేతలు మనీలాండరింగ్కు పాల్పడ్డారని కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ ఆరోపించాయి.ఈ వ్యవహారంలో లైసెన్సుదారులకు నిబంధనలకు విరుద్ధంగా ప్రయోజనం చేకూర్చి, అందుకు ప్రతిఫలంగా నిందితులు భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు సీబీఐ, ఈడీలు తమ దర్యాప్తులో పేర్కొన్నాయి. ఈ కుంభకోణం ఆరోపణలపై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియా, ఇతర ఆప్ నేతలతో పాటు తెలంగాణకు చెందిన ఎమ్మెల్సీ కవితలను అధికారులు పలు సందర్భాలలో అరెస్టు చేశారు. సుదీర్ఘ విచారణ, జైలు శిక్ష అనంతరం ఈ నేతలు బెయిల్పై విడుదలయ్యారు.

**కడిగిన ముత్యంలా బయటకు వచ్చాను: కవిత**

ఢిల్లీ లిక్కర్ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఊరట కలిగింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు క్లిన్ చిట్ ఇచ్చింది. సిబిఐ నమోదు చేసిన అభియోగాలు కొట్టివేసింది. దాంతో కవితతో పాటు 23 మందికి ఊరట కలిగింది. లిక్కర్ కేసులో ఊరట పొందిన వారిలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్,ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా వున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ మార్చి 15 న కవితను అరెస్టు చేసింది. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏప్రిల్ 11 న కవితను అరెస్టు చేసినట్లు సిబిఐ ప్రకటించింది. కవిత దాదాపు ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. కవిత మాట్లాడుతూ రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. ఈ కేసు వల్ల నేను నా కుటుంబం దాదాపు ఐదన్నర నెలలపాటు క్షోభ అనుభవించామని అన్నారు. కష్ట సమయంలో నాకు అండగా ఉన్న అందరికీ ధన్యవాదాలు. ఈ తీర్పు తో మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను. కోర్టు తీర్పు రాకుండానే కొందరు నాపైన అనుచితంగా మాట్లాడారు. కడిగిన ముత్యం లాగా బయటికి వస్తానని గతంలోనే అనేక సార్లు చెప్పాను. అదేవిధంగా ఈరోజు బయటికి వచ్చాను. తెలంగాణ ప్రజలకు మొదటి నుంచి ఈ కేసులో నా పాత్ర లేదని చెప్పాను. న్యాయవ్యవస్థ పై పెట్టుకున్న నమ్మకం నిలబడిందని అన్నారు.

**కేజ్రీవాల్‌కు భారీ ఊరట..**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

**నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు**

కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు.

## సంజయ్‌దత్‌తో లోకేశ్ భేటీ

**అమరావతి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. సంజయ్ దత్‌ను కలవడం ఆనందంగా ఉందని, ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

**సింగిల్ విండో అనుమతులపై చర్చ..**

ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లకు అనుమతులు సులభంగా లభించేలా సింగిల్ విండో వ్యవస్థను అమలు చేసే అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. సినిమా నిర్మాతలు, దర్శకులు అనుమతుల కోసం అనేక కార్యాలయాలు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే వేదిక ద్వారా అనుమతులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ఏపీలో సినిమా నిర్మాణం మరింత వేగవంతం అవుతుందని, రాష్ట్రం చిత్రీకరణకు అనువైన కేంద్రంగా మారుతుందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఏపీలో ప్రపంచ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణం చేపట్టే అంశంపై కూడా సంజయ్ దత్‌తో చర్చించినట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఫిలిం సిటీ నిర్మాణం ద్వారా రాష్ట్రంలో సినిమా రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఫిలిం సిటీ ద్వారా దేశీయ, అంతర్జాతీయ చిత్రీకరణలను ఆకర్షించే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఏపీలో అందమైన సహజ వనరులు, సముద్ర తీరాలు, కొండ ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు వంటి అనేక చిత్రీకరణకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుని రాష్ట్రాన్ని సినిమా షూటింగ్‌లకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. సినిమా రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఏపీలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగిల్ విండో అనుమతులు, ఫిలిం సిటీ నిర్మాణం, ప్రోత్సాహకాలు వంటి చర్యల ద్వారా సినిమా రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంజయ్ దత్ వంటి ప్రముఖులతో జరిగిన చర్చలు రాష్ట్రంలో సినిమా రంగ అభివృద్ధికి దోహదపడతాయని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ పడుతుంటే.. పేదల ఇండ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి పోటీ పడుతున్నారు?

**కరీంనగర్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:**

బండి సంజయ్ మాట్లాడుతూ కూల్చివేతలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమిటి, రేవంత్ తీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు. ఎన్నికల ముందు హామీలిచ్చి వాటిని ఎగ్గొట్టడంలో కేసీఆర్ ను మించి పోయారు. మున్సిపల్ ఎన్నికలైపోగానే రైతు భరోసా వేస్తామన్నారు కదా? ఇంతవరకు రైతుల ఖాతాలో ఎందుకు జమ చేయలేదు రైతు భరోసా మూడు వాయిదాల పేరుతో రైతులకు రూ.27 వేల కోట్లు బాకీ పడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా కాంగ్రెస్ కు ఓట్లేసి ప్రజలు పొరపాటు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాతపెడితేనే బుద్ధి వస్తుంది. కాంగ్రెస్, మజ్లిస్ ఒక్కటే పైకి డ్రామాలాడుతున్నయి. ముస్లిం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే ముస్లిం అని సీఎం చెప్పారు కదా, మరి ఒవైసీ, రేవంత్ రెడ్డిలకు ఎక్కడ చెడిందో చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించే దమ్ము కాంగ్రెస్ కు లేదని లేఖ రాయండి. అప్పుడు కాళేశ్వరం అంశాన్ని కేంద్రం చూసుకుంటుంది కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్: 51వ డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించింది. మోదీ పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోంది. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. నానా కష్టాలు పేదలు అప్పోసప్పో చేసి బతకడానికి ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే,రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చివేస్తారని చెప్పారు. తక్షణమే పేదల ఇళ్ల కూల్చివేతను ఆపాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణ చైతన్యం ఏమైంది?

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:**

తెలంగాణ చైతన్యం ఏమైంది? బరిగేసి కొట్లాడే సమాజం ఎందుకు నిర్వీర్యం అవుతుంది.చట్టం కూడా ఉన్నవాడి చుట్టంలా మారింది. ఇది సమాజానికి మంచిది కాదు. పేదవాడికి న్యాయం మీద నమ్మకం పోయింది. రాబోయే కాలంలో.. బీసీలలో ఐక్యత పెరగాలి జాతిని కదిలించాలి. అదరినీ కలుపుకొని పోయి సమాజాన్ని నడిపించాలి. మాది మాకు కావాలని అడుగుతున్నాం తప్ప.. మీది మాకు కావాలని అడగడం లేదు? మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రశ్నించారు.ఇందిరా పార్క్ వద్ద బిసి ల ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. బీసీ ఉద్యమాలు, చేస్తున్న సామాజిక చైతన్యం ఒకణ్ణి గద్దె దింపి ఇంకొకణ్ణి ఎక్కించడానికి పనికి వస్తున్నాయి తప్ప మన ఆశయం నెరవేరడం లేదు. ఇంత జనాభా ఉన్న బీసీలు ఒకనికి దరఖాస్తు ఇచ్చుడు ఎందుకు? బుచ్చగాళ్ల లెక్క అడుక్కోవడం ఎందుకు? నీ రాజ్యం నువ్వు ఏలుకో అనే నినాదం వచ్చింది. ఎక్కడ ఉన్నా నా తపన ఈ వర్గాలకు మేలు జరగాలనే. కేంద్రంలో కూడా ఒక బీసీ మంత్రిత్వ శాఖ రావాలన్నారు.. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలి. బీసీల ఉద్యమానికి నా పూర్తి సంఘీభావం. ఎన్నికల్లో డబ్బులున్నోడికే టికెట్ ఇస్తాం అనడం దురదృష్టం. బీసీల బడ్జెట్ లెక్కలు అన్నీ చిరంజీవి గారు చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మన జీవితాలు మాత్రం మారడం లేదు. ర్పొరేషన్లు ఏర్పాటు చేస్తేనే సంబరపడ్డాం.. పూలువేశాం, పాలాభిశేకాలు చేశాం కానీ పాలు వేస్ట్ అయ్యాయి, పూలు వేస్ట్ అయ్యాయి. బడ్జెట్ కేటాయించగానే హారతులు పట్టాము.. కానీ కార్పొరేషన్లకు ఐదు పైసలు కూడా ఖర్చు చేయలేదు. నోరులేని కులాలకు ఖర్చు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు.. సంక్షేమం చేయకుండా మొండి చెయ్యి చూపించారు.

## పాక్ బోర్డర్‌లో హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించిన ముర్ము

**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించారు. సుమారు 25 నిమిషాల పాటు ఆమె సోర్టీ నిర్వహించారు. భారత్, పాకిస్థాన్ బోర్డర్‌లో ఉన్న జైసల్మేర్ జిల్లాలో ముర్ము విహరించారు. జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి హెలికాప్టర్ టేకాఫ్ తీసుకున్నది. టేకాఫ్‌కు ముందు ఆ హెలికాప్టర్ గురించి రాష్ట్రపతి ముర్ముకు కెప్టెన్ బ్రీఫింగ్ ఇచ్చారు. కాక్‌పిట్ నుంచి ఆమె చేతులు ఊపారు. సైనిక దళాల సుప్రీం కమాండర్ హోదాలో ముర్ము విహరించారు.స్వయం సమృద్ధికి శక్తివంతమైన సంకేతంగా ప్రచండ హెలికాప్టర్ నిలుస్తుందని, జైసల్మేర్ జిల్లాలో విహరిస్తున్నానని, మన వీరోచిత సైనికులకు హృదయపూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నానని ముర్ము ఆ హెలికాప్టర్ కాక్‌పిట్ నుంచి సందేశం వినిపించారు. సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని, జై హింద్, జై భారత్ అని ఆమె అన్నారు. పోక్రాన్ ఫైరింగ్ రేంజ్ సమీపంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. ఇక్కడే ఇవాళ సాయంత్రం వాయు శక్తి పేరుతో విన్యాసాలు

## నరేంద్ర మోదీ మిషన్—విజన్ పత్రం లోగో, కవర్ పేజీల ఆవిష్కరణ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 27:**

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన శ్రీ నరేంద్ర మోదీ మిషన్—విజన్ పత్రం త్రిభాషా మూడు సంపుటాల ప్రాజెక్ట్‌కు సంబంధించిన లోగో, కవర్ పేజీలు (ముఖచిత్రాలు)ను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ ఆవిష్కరించారు. శుక్రవారం నాడు హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం ప్రాజెక్ట్ ప్రగతిలో కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ సమకాలీన నాయకత్వం, పరిపాలనా మైలురాళ్లను పత్రరూపంలో సమగ్రంగా అందించే ఇలాంటి గ్రంథాలు అధ్యయన అవసరాలకు, ప్రజల్లో అవగాహన విస్తరణకు ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన ఈ త్రిభాషా ప్రచురణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవన ప్రయాణం, నాయకత్వ మైలురాళ్లు, విధాన కార్యక్రమాలు, జాతీయ స్థాయి కృషిని సమగ్రంగా ప్రతిబింబించే మూడు సంపుటాల సూచిక గ్రంథంగా సిద్ధమవుతోంది. ఈ గ్రంథాల రచనా ప్రక్రియ గత ఐదు నెలలుగా నిరంతరంగా కొనసాగుతోంది. ఆవిష్కరించిన లోగో, కవర్ పేజీలు ప్రాజెక్ట్ పూర్తయ్యేంత వరకు అధికారిక రూపంగా వినియోగంలో ఉంటాయి. త్రిభాషా సంపుటాల కవర్ పేజీలు అన్ని అధికారిక అవసరాలు, సోషల్ మీడియా ప్రసారం కోసం నెల చివరి వారంలో న్యూఢిల్లీలో ఈ త్రిభాషా గ్రంథాల ఆవిష్కరణ నిర్వహించబడుతుంది. తెలుగు, ఆంగ్లం, హిందీ మూడు భాషల్లో ఈ గ్రంథాలు వెలువడనున్నాయి.



## కేరళ స్టోరీ-2కు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. త్వరలోనే విడుదల తేదీ ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ తీర్పు చిత్ర యూనిట్‌కు పెద్ద ఊరటనిచ్చినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, ఈ సినిమాకు కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించారు. విపుల్ అమృత్‌లాల్ షా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీలో అదితి భాటియా, ఐశ్వర్య ఓజా, తదితరులు నటించారు. 'ది కేరళ స్టోరీ' మొదటి భాగం విడుదల సమయంలో దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది. కథాంశం, నేపథ్యం కారణంగా అనేక వివాదాలు తలెత్తాయి. అదే నేపథ్యంతో రూపొందిన రెండో భాగం కూడా విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంది. సినిమా కంటెంట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కొందరు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సింగిల్ బెంచ్ స్టే విధించగా, ఇప్పుడు డివిజన్ బెంచ్ ఆ స్టేను ఎత్తివేసింది. కేరళ హైకోర్టు తాజా నిర్ణయం చిత్ర నిర్మాతలకు, దర్శకులకు పెద్ద ఊరటగా మారింది. సినిమా విడుదలకు మార్గం సుగమం కావడంతో చిత్ర యూనిట్ విడుదల ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనని ఈ చిత్ర నిర్మాతలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# పదవి విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ రోడ్డు ప్రమాదంలో మరణించిన**

**పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు చేయూత చెక్కు అందజేత**

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా పోలీసు శాఖ లో సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ దుర్గా రెడ్డి, ఏఎస్ఐ లు ఫరీద్, నిరంజన్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో విధులు నిర్వహించడం ఒక బాధ్యతాయుతమైన సేవ అని, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. విధుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిబద్ధతతో పనిచేసిన ఈ అధికారుల సేవలు శాఖకు ఆదర్శప్రాయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఇటీవల విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది షేక్ తాయూబ్,మరియాదాస్‌ల కుటుంబ సభ్యులు సభానా,లక్ష్మిలను పరామర్శిస్తూ, వారికి ఆర్థిక సహాయంగా మంజూరైన చేయూత చెక్కును జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి, విధి నిర్వహణ లో నిబద్ధతతో పనిచేసిన సిబ్బంది సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగం పోలీస్ శాఖకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఆర్థిక సాయంతో పాటు, పోలీస్ సంక్షేమ నిధి ద్వారా కూడా సహాయం అందించనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మరణించిన సిబ్బంది కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల విద్య, కుటుంబ భద్రత వంటి అంశాలలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్,ఏవో శ్రీనివాస్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, కుటుంబ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):

డిండి మండల పరిధిలోని విఏఎస్ ఫంక్షన్ హాల్ మాజీ సర్పంచ్ తండు వెంకటయ్య గౌడ్ గారి కుమారుడు హరితేజ గౌడ్–చైతన్య ల వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.అయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,గిరమోని శ్రీను,రమావత్ లక్ష్మీపతి నాయక్, కృష్ణా రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ వెంకట్రాం,నల్ల పెద్దయ్య, రషీద్, గంజి సురేష్, గుర్రం సురేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబనికి ఆర్థిక సహాయం



గట్టుప్పల.ఫిబ్రవరి 27.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో ఇటీవల గుర్రం యాదయ్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి పద్మశాలి సంఘం తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నామనీ జగన్నాథం, ఉపాధ్యక్షులు తిరందాసు రాములు, కార్యవర్గ సభ్యులు ,గంజి రాములు, రాపోలు మార్కొండయ్య, చెరుపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యల పై వినతి

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య )

అంగన్వాడి సమస్యల పట్ల అంగన్వాడీలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా త్వరలో అసెంబ్లీ సమావేశాలు ఉన్నవి కాబట్టి వారిని కోరారు. వచ్చే వేసవికాలం మార్చి 15 నుంచి ఒక పూట బడులు, వేసవిలో టేక్ హోమ్ రేషన్ ఇప్పించాలని ప్రీ స్కూల్ టీచర్లుగా గుర్తిస్తూ కనీస వేతనం ఇప్పించాలని ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దానిపై ఎమ్మెల్యే స్పందించి ఖచ్చితంగా అసెంబ్లీలో మీ తరుపున మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటరమణ దామరచర్ల ప్రాజెక్టు ప్రెసిడెంట్ రోజా, కార్యదర్శి సైదమ్మ, ట్రెజరీ సరిత, వైస్ ప్రెసిడెంట్ సహాయ కార్యదర్శి శైలజ, అరుణ, శోభ, పద్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకును ప్రారంభించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని వాణిజ్య బ్యాంకులకు సంబంధించి శాఖలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని 25 వ వార్డు దేవరకొండ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది గాయత్రి కో–పరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నల్గొండ శాఖ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్యాంకుకు వచ్చే పట్టణ,గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు సత్వర సేవలు అందించాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాపార, వాణిజ్యపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన జె ఎస్ ఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను కూడా వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, స్థానిక కార్పొరేటర్ వంగూరి నవ్య శ్రీ రాఖి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ రమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జూలకంటి శ్రీనివాస్, గాయత్రి బ్యాంక్ జిఎంలు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ వర్మ, రవీందర్, ఏజీఎంలు వనమాల వనిత, వంశీకృష్ణ, ఏరియా బిజినెస్ మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ జూనియర్ అసిస్టెంట్లు మసీయుద్దీన్, రాజు వినోద్, క్లర్క్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ




నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

గురువారం రాత్రి నార్కట్‌పల్లి పట్టణ పరిధిలోని నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బండల లారీ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెడికల్ షాప్ దుకాణంలోకి దూసుకెళ్లిన ప్రమాద ఘటనపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఉదయం ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలను అధికారుల ద్వారా తెలుసుకుని, సీసీ కెమెరా ఫుటేజీలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. ఎస్పీ ఘటన స్థలంలో ఉన్న రోడ్డు నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితులు, హెచ్చరిక బోర్డుల లేమి తదితర అంశాలను పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత రోడ్డు సేఫ్టీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెంచడం, రాత్రి వేళల్లో మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలను తక్షణం అమలు చేయాలని ఆర్‌డబి అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రాత్రి వేళల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పి వెంట డీఎస్పీ నల్లగొండ శివరాం రెడ్డి, ఎస్.ఐ విష్ణు, స్థానిక సర్పంచ్ భరత్ మరియు ఇతర పోలీసు అధికారులున్నారు.




## అగ్రకులాల చేతుల బలైన కుటుంబానికి న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి

**యూనివర్సిటీ అధ్యక్షులు సాగర్ల కర్ణాకర్ యాదవ్**

**నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు**

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో వారం రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలో ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులు ఐన గణేష్, చంద్రకళ, మౌనికల పై అదే గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి ఇంకా కొంతమంది రాయలేని భాషతో బూతులు తిడుతూ, అగ్రకుల దురాహంకారంతో అతి కిరాతంగా భయంకరంగా వారిపై దాడి చేసి, రెండు నెలల పసిబిడ్డ ప్రాణాలు తీసుకున్న హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నలగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ కేంద్రంగా కొవత్తుల రాలిచేసి ఆ పసి పాప ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.

## నల్లగొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ పెద్ద గడియారం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా గ్రామం కొమ్మెర నాలుగు రోజుల క్రితం జరిగినటువంటి రజక సోదరుడు బిడ్డ రెండు నెలల పసికందుని అతికిరాతకంగా తొక్కి చంపడం జరిగింది. ఈ కంప్యూటర్ యుగంలో కూడా ఇలా చేయడం చాలా దారుణం.బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామానికి చెందిన మౌనిక రెండు నెలల పసికందుని అని చూడకుండా అతికిరాతకంగా కింద పడేసి తొక్కి చంపడం చాలా దారుణం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆ నిందితులను అదుపులో తీసుకొని శిక్ష విధించి, ఆ కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పర్యాయం ఒక ఉద్యోగం, ప్రభుత్వం పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఇలాంటి దారుణం ఇంకా ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ రాందేవ్ మోడీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, బీసీ సంక్షేమ సంఘం టౌన్ ప్రెసిడెంట్ పుట్టా వెంకన్న, జిల్లా కార్యదర్శి నాగరాజ్ గౌడ్, బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, ఎడ్ల మహాలింగం విద్యార్థిని,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

## కల్యాణోత్సవానికి రావాలని భారాస జిల్లా అధ్యక్షునికి ఆహ్వానం

మోత్కూరు: ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య )



మార్చి 3న మోత్కూరు శ్రీరామ లింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా శుక్రవారం భారాస జిల్లా అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డిని మండలంలోని దత్తప్ప గూడెం గ్రామంలో కలిసి ఆహ్వా నించినట్లు ఆ ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో. తెలిపారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు గుండు శ్రీను, నేత ఉన్నారు.

## గిరిజన ముద్దుబిడ్డ పెద్దగట్టు మున్సిపల్ కమిషనర్‌గా ముడావత్ వినోద్ కుమార్ విజయం

దేవరకొండ ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య):



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి మండల పరిధిలోని పెద్దగట్టు నమ్మాపురం గ్రామంలో గిరిజన బిడ్డ అయిన కఠిన శ్రమ, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పి.ఏ పల్లి మండలంలోని పెద్దగట్టు గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ ముడావత్ వినోద్ కుమార్ నిరూపించారు. ప్రతిష్టాత్మకమైన గ్రూప్–1 నోటిఫికేషన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి అధికారిగా (మున్సిపల్ కమిషనర్) ఎంపికైన వినోద్ కుమార్, తాజాగా తన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిఆర్హెచ్ఆర్)డి లో జరిగిన శిక్షణా కాలం ముగియడంతో, ఆయన బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నూతన అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. పేదరికం నుండి వచ్చిన వినోద్ కుమార్ వంటి యువ అధికారులు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వకారణమని కొనియాడారు. సాధారణ వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వినోద్ కుమార్, అనేక ఒడిదుడుకులను తట్టుకుని గ్రూప్–1 లక్ష్యంగా చదివారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా గిరిజన యువతకు ఆయన విజయం ఒక దిక్సూచిలా నిలిచింది. ఒక గిరిజన తండా నుండి వెళ్లి రాష్ట్ర స్థాయి గెజిటెడ్ అధికారిగా ఎదగడం పట్ల పెద్దగట్టు గ్రామస్తులు పండగ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. “నా తల్లిదండ్రుల కష్టం, గురువుల ప్రోత్సాహమే నన్ను ఈ స్థితికి చేర్చాయి. మున్సిపల్ కమిషనర్‌గా పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో, ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరవేయడంలో నా వంతు కృషి చేస్తాను” అని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. వినోద్ కుమార్ సాధించిన ఈ ఘనత పట్ల మండల ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.





నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని పీఏ పల్లి మండలం పరిధిలో ఆజ్మాపురం గ్రామపంచాయతీ కొట్టాల గడ్డ గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభ ఏవి రెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

-దేవరకొండ ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

# గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య దివస్



వలిగొండ:ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య దివస్ అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. గర్భిణీలు , బాలింతలు పోషకాహారం పై ప్రత్యేక దృష్టి సారించాలని,రోజువారి ఆహారంలో పాలు ,గుడ్లు ఆకుకూరలు చేర్చుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన గోపరాజు పల్లి గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి, ఉపసర్పంచ్ పోలబోయిన లింగస్వామి, వార్డు మెంబర్ కట్ట సుప్రజ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల టీచర్ రేవతి, ఏఎన్ఎం వినోద, ఆశ నీరజ, ఆయా దేవేంద్ర, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్నేపల్లి లో సిసి రోడ్డుకు శంకుస్థాపన



వలిగొండ: ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య)

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో వలిగొండ మండల పరిధిలోని గోల్నేపల్లి గ్రామం పెద్దబావి గూడంకి ఎనర్జీ ఈఎస్ నుండి 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ కు శుక్రవారం గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వెల్దండ కృష్ణ రెడ్డి,వార్డు మెంబర్స్ అవుశెట్టి పాండు, గండికోట సంధ్య నర్సింహా, గ్రామ కార్యదర్శి అండాలు, మాజీ సర్పంచ్ గూడూరు శివ శాంతి రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మంగళరాపు వెంకట్ రెడ్డి, గూడూరు బలవంత్ రెడ్డి,వడిచర్ల మల్లేష్, మంగళరాపు సుధాకర్ రెడ్డి,జోగు బిక్షం, పొలాగోని నర్సింహా,బిట్ల ఉపేందర్ రెడ్డి,మంగళరాపు సుభాష్ రెడ్డి,కలకూరి స్వామి, మంత్రి శివ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తన కుటుంబంపై జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య)

నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలో జరిగిన కీర్తన కుటుంబం పై జరిగిన దాడి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. శుక్రవారం ఆటో అధ్వర్యంలో సెయింట్ మెరిస్ హై స్కూల్ రెజిమెంట్ బజార్ వద్ద ఆ ఘటనను ఖండిస్తూ మౌన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన కూడా ఎ యొక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని మండిపడ్డారు. అదేవిధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ఇద్దరు కుమ్మక్కై చేస్తున్న దేవాలయాల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ చిన్నారి పై జరిగిన దాడిని స్పందించి వారి కుటుంబానికి అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, తదితరులున్నారు.

# పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



(వార్తా వేదిక సూర్య,)

ఈరోజు రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన నక్క మల్లయ్య కుమారుడు నవీన్ వివాహము జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు దుబ్బాక పావని శ్రీధర్ ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నక్క రాణి రాములు నల్ల సైదులు నాయకులు అనంతోజు రాజు బీరం రాంరెడ్డి రేముడాల వెంకన్న మల్లెబోయిన కృష్ణ ఎర్రబోయిన సత్తయ్య చొప్పరి ఉప్పి పోషబోయిన నాగరాజు మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.







# రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన.. "అరైవ్ అలైవ్" కార్యక్రమం

**డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)

రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ, ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ..జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో చూపు సమస్యల కారణంగా ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు నిరంతరం కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం పై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ..హాలియా పట్టణ కేంద్రంలో ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు.

అదేవిధంగా, పట్టణంలో నేర నియంత్రణ మరి యు ప్రజల భద్రత దృష్ట్యా హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీసీ కెమెరాలను స్పాన్సర్ చేయడం జరిగింది. పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద మరియు రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నిరోధించడం, అనుమానాస్పద కార్యకలాపా లను పర్యవేక్షిం చడం సులభతరం అవుతుందని తెలిపారు.

ఈ సహకారం పోలీస్ శాఖకు మరింత బలోపేతంగా ఉండనుందని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలను ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సుర క్షిత ప్రయాణా న్ని కొనసాగించాలని కోరుతోంది. ఈ ప్రమాదాలను ప్రజల సహకారంతో నే గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్ర మంలో మిర్యాల గూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, నాగార్జున సాగర్ సీఐ శ్రీను నాయక్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య,పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు,ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన బాధిత కుటుంబాలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం

**ఐదు రోజుల శిక్షణ ముగింపు సర్టిఫికెట్లు అందుకున్న**

**వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి సిద్ధమైన వార్డు సభ్యులు**

దేవరకొండ ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలో జరిగిన ఐదు రోజుల పాటు నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వ్యవస్థ, వార్డు సభ్యుల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ తదితర అంశాలపై ట్రైనింగ్ ఆఫీసర్లు సవివరంగా అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమంలో మల్లేపల్లి ఎంపీడీవో, మల్లేపల్లి సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, సమయానికి పరిష్కారం చూపడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్లు,నవీన్, మధుసూదన్, సేవాలాల్ మరియు మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# పలు శుభ కార్యాల్లో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):

చింతపల్లి మండల పరిధిలోని వెంకటంపేట తీదేడు గ్రామానికి చెందిన సొనగంటి నవనిత, గోవర్ధన చారి కుమారుడు బుచ్చిబాబు -- మౌనికలను ఆశీర్వదించారు.అనంతరం చింతపల్లి సాయి సుమంగళి ఫంక్షన్ హాల్లో ఎల్లంకి చంద్రశేఖర్,రాణిల కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి తరుణికి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో తిదేడు సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి ,సాగర్ రావు,లక్ష్మిపతి నాయక్,ఎల్లంకి అశోక్, కాలేద్, కుర్మెడ్ ఎంపీటీసీ శ్రీశైలం గౌడ్,కృష్ణయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# అలకాపూర్ మహాత్మాగాంధీ పార్కు వద్ద వికలాంగుడిపై మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యం

**తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు**

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :

నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని అలకాపూర్ మహాత్మాగాంధీ పార్కు వద్ద ఒక దివ్యాంగుడైన చిరువ్యాపారిపై మున్సిపల్ సిబ్బంది ప్రవర్తించిన తీరు అత్యంత అమానుషమని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. గత మూడు రోజుల క్రితం, స్థానిక నాయకులకు 'హఫ్తా' మామూళ్లు ఇవ్వలేదనే నెపంతో సదరు వికలాంగుడిని మున్సిపల్ సిబ్బంది వేధించిన విషయం తెలిసిందే.కాగా,శుక్రవారం అతను ఒక బల్లపై తన వ్యాపారాన్నికొనసాగిస్తుండగా, మున్సిపల్ సిబ్బంది డిజాస్టర్ బండితో వచ్చి అకస్మాత్తుగా దాడి చేశారు. అతని బల్లను చెల్లాచెదురు చేసి, సామగ్రిని ధ్వంసం చేయడం ద్వారా అతనికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని చేకూర్చారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పందిస్తూ ప్రభుత్వంపై మరియు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కష్టపడే ఒక దివ్యాంగుడిపై ఇటువంటి దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటు. మున్సిపల్ సిబ్బంది చేసిన దాడిలో నష్టపోయిన వ్యాపారికి తక్షణమే పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలి. బాధితుడికి న్యాయం



జరగని పక్షంలో, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన వారే కక్షసాధింపు చర్యలకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# చింతకుంట జడ్పీహెచ్ఎస్ ప్రధానోఉపాధ్యాయులు పదవి విరమణ

దేవరకొండ ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య):

కొండ మల్లేపల్లి మండల పరిధిలో చింతకుంట్ల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చెయ్యనున్న చేపూరి సంజీవ కుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ కొండమల్లేపల్లి డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో చింతకుంట్ల కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కమ్మంపాటి వెంకటమ్మ, ఉప సర్పంచ్ దాసరి బాలకృష్ణ, మరియు వార్డు మెంబర్లు కాలాగోని రమేష్, గ్యార గిరిబాబు, ఏకుల మల్లమ్మ, మరియు పంది నగేష్, ఏకుల వినోద్,శవ్వా మదర్, ఎదుల్ల ఎల్లయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు నాగమణి, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# పదిలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చక్కటి ప్రణాళికలతో

# ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి

**మోత్కూరు : ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా పాఠశాలలో ప్రారంభం నుంచి నిరంతరం కృషి చేస్తున్నారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ ముందస్తుగా పూర్తి చేశారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు,సబ్జెక్టుగా వారీగా స్లిప్ టెస్టులు పెట్టారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేశారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 41301 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. నల్లగొండ జిల్లాలో 19,660 సూర్యాపేట జిల్లాలో 12,400 యాదాద్రి జిల్లాలో 9,300 పదవ తరగతి విద్యార్థులు చదువులను కొనసాగిస్తున్నారు. మార్చి 14నుంచి జరిగే వార్షిక పరీక్షలకు చక్కటి (పక్కా) ప్రణాళికలతో విద్యార్థులను సిద్ధం చేశారు. యాదాద్రి జిల్లా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా మొదటినుంచి ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలపై కృషి చేస్తున్నారు.

### విద్యా సంవత్సరానికి జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకుల కోసం కృషి చేస్తున్నారు



విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. బి జి.అజయ్ పదో తరగతి విద్యార్థి. జి.ప. ఉ.పా. మోత్కూరు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో ఏలాంటి తప్పిదాలు లేకుండా ప్రతి అంశాన్ని కులకుశంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై చదువులపై ఏకగ్రత చూపిస్తున్నారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతోషం కలిగిస్తుంది.

### ప్రైవేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహించడం సంతోషం



ఉజ్వల, పదో తరగతి విద్యార్థినీ జి.ప.ఉ.పా. మోత్కూరు. ప్రైవేట్ పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉదయం, సాయంత్రం, ప్రత్యేక తరగతులను నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుంది. పదవ తరగతిలో అన్ని సబ్జెక్టులలో తమ అనుమానాలు నివృత్తి చేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పనితీరును అభినందనీయం. మా పాఠశాలలో 100% ఫలితాలు సాధిస్తాం.

### ఉపాధ్యాయుల సమిష్టి కృషితో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ దిశగా కృషి



దేవినేని అరవిందరాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మోత్కూరు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 103 విద్యార్థులను ప్రతి 10 విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు అర్థమయ్యేలా అన్ని సబ్జెక్టులలో తెలియజే స్తున్నాం. ఉదయం 5గంటలకే విద్యార్థులకు మేలుకొలుపు కార్యక్రమాన్ని వారి తల్లిదండ్రులకు తమ ఉపాధ్యాయులు చరవాణి ద్వారా తెలియజేస్తున్నాం. విద్యార్థుల పర్యవేక్షణ పై తల్లిదండ్రుల ద్వారా ఎప్పటికప్పుడు చదువులపై ఆరా తీస్తున్నాం. ఈఏడాది జిల్లా,రాష్ట్రస్థాయిలో ర్యాంకుల కోసం ఉపాధ్యాయుల సహకారంతో సమిష్టిగా కృషి చేస్తున్నాం.

# మాట ఇచ్చాం.. బస్సు తెచ్చాం

**నానాజీపూర్ గ్రామస్తుల చిరకాల వాంఛ**

**నెరవేర్చిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :**
రాజకీయ నాయకులంటే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, గెలిచాక ముఖం చాటేస్తారని జనాల్లో ఉన్న నమ్మకాన్ని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పటాపంచలు చేశారు. "మాట ఇస్తే మడమ తిప్పని నైజం బీజేపీది" అని ఆయన చేతల్లో నిరూపించారు. నానాజీపూర్ గ్రామస్తుల దశాబ్దాల కల అయిన బస్సు సౌకర్యాన్ని, మొన్నటి సర్పంచ్ ఎన్నికల ఓటమితో సంబంధం లేకుండా పోరాడి సాధించి చూపించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నానాజీపూర్ గ్రామ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు రవాణా సౌకర్యం లేక పడుతున్న నరకయాతనను చూసి చలించిన శ్రీనివాస్ రెడ్డి, గత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఒక శపథం చేశారు. "ఎన్నికల్లో ఫలితం ఏదైనా సరే.. నా గ్రామానికి బస్సు తెచ్చి తీరుతా" అని ప్రకటించారు. అన్న మాట ప్రకారం, టిజిఎస్ఆర్టిసి ఉన్నత అధికారులపై ఒత్తిడి తెచ్చి, పదేపదే సంప్రదింపులు జరిపి ఎట్టకేలకు బస్సు సర్వీసును మంజూరు చేయించారు. శుక్రవారం నానాజీపూర్‌లో బస్సు సర్వీసును శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామ సరిహద్దుల్లోకి బస్సు రాగానే విద్యార్థులు, యువకులు కేకలు వేస్తూ, టపాసులు పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. తమ కష్టాలను గుర్తించి ఆదుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డిని గజమాలతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే అది కేవలం బీజేపీతోనే సాధ్యం. గెలిచిన వారు గ్రామాన్ని పట్టించుకోకపోయినా, ఒక బాధ్యత గల కార్యకర్తగా నేను ప్రజల పక్షాన ఉంటాను. ఈ బస్సు సాధనలో మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారం మరువలేనిది. నానాజీపూర్ అభివృద్ధికి ఇది ఆరంభం మాత్రమే. ఈ విజయవత్సవ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి సురేష్ రాజు, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వంగ మహేందర్ రెడ్డి, మునుగుల రాజిరెడ్డి, వార్డు సభ్యులు మున్నూరు సిద్దులు, మైలారం రాధికా-శ్రీనివాస్, సిద్దేశ్వర్ గౌడ్, సంతోష్ కుమార్, వెంకటేష్ గౌడ్, దర్శన్, కృష్ణ మరియు వందలాది మంది గ్రామస్థులు పాల్గొని బీజేపీ నాయకత్వానికి జై కొట్టారు.






### జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి 8వ, తరగతి విద్యార్థిని తాటి శ్రీనిధి ఎంపిక

**మోత్కూరు, ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య) :**




కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో ఇచ్చే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఉపకార వేతనానికి మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ, తరగతి చదువుతున్న విద్యార్థిని తాటి శ్రీనిధి ఎంపికయ్యారు. ఈ నేషనల్ స్కాలర్ షిప్ ఎంపిక కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భువనగిరి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో శ్రీనిది చక్కటి ప్రతిభ కన బరిచారు. ఈ స్కాలర్ షిప్ ను 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 4 సంవత్సరా లపాటు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉపకార వేతనం అందుకుంటారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థిని శ్రీనిధి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు, అరవింద రాయుడుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తెలంగాణ విద్యా కమీషన్ రిపోర్టులో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయని పేర్కొనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

**టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

**రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చిమల్ల వెంకన్న**



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య)**
తెలంగాణ విద్యా కమీషన్ రిటైర్డ్ ఐ ఏ ఎస్ ఆకునూరి మురళి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను సూచించాలంటే కమీషన్ మాత్రం ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా జీతాలపై మాట్లాడటాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీ యు టి ఎఫ్) పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి.), లచ్చిమల్ల వెంకన్న పేర్కొన్నారు. అదే విధంగా తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తేనే నాణ్యమైన విద్య అందుతుంది కానీ తీరొక్క పాఠశాలతో నాణ్యమైన విద్య అందదని పేర్కొన్నారు. ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ ని నిలిపివేయాలని పేర్కొన్న విషయాన్ని తప్పుబడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దాదాపు 20 నుండి 25 సంవత్సరాలు పనిచేసిన ఒక్క ప్రమోషనుకు నోచుకోకుండా ఎంతో మంది రిటైర్డ్ కావడం జరిగింది. ఇట్టి విషయాన్ని గమనించే గత పి ఆర్ సి చైర్మన్ లు ఒకే క్యాడర్లో పనిచేసే వారికి ఈ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఇక ముందు కూడా ఇలానే ఉండాలని దానిని 5/10/15/20/25/30 గా పేర్కొనాలని కోరడం జరిగింది. ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ల విషయంలో కూడా పదోన్నతులు 50% మాత్రమే కల్పించాలని కోరడం అక్షేపనీయమని, ప్రస్తుతం లాగే హెడ్మాస్టర్ల పదోన్నతులు ఉండాలని కోరడం జరిగింది. ప్రీ ప్రైమరీ నుండి పన్నెండవ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్ మీడియాలోనే బోధన చేయాలనే సిఫారసును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే ఉండాలని కోరారు. ఉపాధ్యాయుల జీతభత్యాల విషయం పి ఆర్ సి పరిధిలో ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని వెంటనే విద్యా కమీషన్ రిపోర్టులో నుండి తొలగించాలని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), లచ్చిమల్ల వెంకన్న డిమాండ్ చేశారు.



### ఇంటర్ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

**మోత్కూరు, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :**



ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో శుక్రవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంగ్లీష్ పరీక్షలను జిల్లా అదనపు కలెక్టర్. భాస్కరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏలాంటి భయాందోళన గురి కాకుండా పరీక్షలను చక్కటి ప్రణాళికతో వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలను మాల్ ప్రాక్టీస్ పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరిండెంట్‌ను ఆదేశించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సందర్శించారు.విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని కోరగా అన్ని మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చీఫ్ సూపరిండెంట్ పి విజయలక్ష్మి తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, మున్సిపల్ కమీషనర్ కే .సతీష్ కుమార్, డి.ఓ.కవిత పాల్గొన్నారు.కాగా ఈ ప్రథమ సంవత్సర పరీక్షలో జనరల్ గ్రూపులో 410 మంది హాజరు కావాల్సి ఉండగా 407 ఒకేషనల్ 128 మంది విద్యార్థులగాను 124 మంది హాజరయ్యారని సి.ఎస్. విజయలక్ష్మి. పేర్కొన్నారు.

### మహేశ్వరం చౌరస్తాలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలే ఉండాలి

**ఇతర విగ్రహాలు పెడితే గొడవలు జరిగే ఆస్కారం**

**ఇతర విగ్రహాల వల్ల మత ఘర్షణ జరిగే అవకాశం**

**శివాజీ కానీ ఇతర విగ్రహాలు ఇతర చౌరస్తాలో పెట్టుకోవచ్చు**

**మహేశ్వరం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, పెద్దలు**



**మహేశ్వరం ఫిబ్రవరి 27 వార్త వేదిక సూర్య**
మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న చౌరస్తాలో ఇంతకుముందు ఉన్నట్టుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు మాత్రమే ఉండాలని అక్కడ ఇతర విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల ఘర్షలను ఏర్పడే అవకాశం ఉంటుందని అందుకని అక్కడ ఎంతో ముందుకు ఉన్నట్టు ఆ విగ్రహాలు మాత్రమే ఉండాలని ఇతర విగ్రహాలు అక్కడ పెట్టి లేనిపోని మత ఘర్షణలకు దారితీసే ఆకాశం ఇవ్వకూడదని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు మహేశ్వరంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని ఉద్రిక్తతలుగా ఏర్పడే విధంగా కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అంబేద్కర్ చౌరస్తా ఇప్పటి నుంచో గత 40 సంవత్సరాలుగా పేరు ఉందని ఆ పేరును పాడు చేయద్దని కోరారు. ఎమ్మార్వో అప్పలనాయుడుకు మహేశ్వరం గ్రామపంచాయతీకి వినతి పత్రం అందించారు, అక్కడ ఎలాంటి ఇబ్బందుల గురిచేసిన ఊరుకునే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆగమయ్య, చెన్నయ్య , లాజర్ దేవేందర్, రవి, పెద్దలు నరసింహ, ఆనందం, సంజీవ, భూష, శ్రీరాములు, నరసింహ, సుభాష్, యాదగిరి, సత్తయ్య, మహేందర్ , చందు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ రిమాండ్

**మోత్కూరు, ఫిబ్రవరి 27(వార్తా వేదిక సూర్య)**
మండలంలోని పాలడుగు గ్రామంలో ఇటీవల భూతగాధాలో కక్షా పెంచుకొని తన వ్యవసాయ బావి దగ్గర దారి కాచి వదిన బొంత లక్ష్మి అలియాస్ వెంకటమ్మను గొంతు కోసిన ఆమె మరిది బొంత అశోక్ ,అతనికి సహకరించిన తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన సూర నరేష్ అడ్డగూడూరు మండలం చిన్నపడిశాల గ్రామానికి చెందిన ఓర్సు నరసింహ ఓర్సు కృష్ణ లను అరెస్ట్ చేసి రామన్నపేట కోర్టు కు రిమాండ్ తరలించినట్లు మోత్కూరు సి.ఐ. సి వెంకటేశ్వర్లు తెలిపారు. సి.ఐ. వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మిని హత్య చేయడానికి ప్రయత్నించి హత్యాయత్నం చేసి తప్పించుకొని కారులో తిరుగుతున్న కారు టి.ఎస్. 11ఈ.జడ్ 3123 లో నిందితులైన ా1 బొంత అశోక్,ా2 సూర నరేష్ా3 ఓర్సు నర్సింహ్మ,ా4 ఓర్సు కృష్ణ దగ్గర నుంచి కత్తి టీ.ఎస్. 30 కే 0612 కారు , కత్తిని,నలుగురు దగ్గర ఉన్న సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. చెప్పారు. ఈ కేసును జిల్లా ఎస్పీ ఆదేశాలను అనుసరించి డి.ఎస్.పి సి.ఐ. ఆధ్వర్యంలో రెండు రోజుల్లో నిందితులను పట్టుకున్నట్లు సి.ఐ తెలిపారు.

### మార్చ్ 10న ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయనున్న సత్తన్న

**మహేశ్వరం ఫిబ్రవరి 27 వార్త వేదిక సూర్య**



గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నూతన నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే మార్చి 10 తేదీన చలో ఎల్బీ స్టేడియం వేదికగా సత్తన్న ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం అందరితో విస్తృతంగా విశ్లేషణ జరిపి. అందరు అభిప్రాయాలు మేరకే నిర్ణయం తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లెపాక జంగయ్య, ఎమ్, ఎమ్.సీ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ తదితరులు పాల్గొనరు.



# రోడ్లపై చెత్తను ఎప్పటికప్పుడు వాహనాలల్లో తరలించాలి

**మున్సిపల్ చైర్మన్ స్వప్న సోమనర్సయ్య**



మోత్కూరు, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య)

మోత్కూరు మున్సిపాలిటీలో శుక్రవారం వేకువజామున పారిశుద్ధ్య కార్మికులు మోత్కూరు బిబినార్కెట్ పల్లి మెయిన్ రోడ్డులో ,8వ, వార్డులో పనిచేస్తున్న చెత్త సేకరణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలు,వ్యాపారులు, ప్రయాణికులకు ఇబ్బందులు పడకుండా కార్మికులు రోడ్ల పై ఉన్న చెత్త ను విధిగా చెత్త వాహనాలల్లో తరలించాలని, మురికి కాల్వలను శుభ్రం చేయాలన్నారు. వీధి దీపాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు దోమల నివారణ కొరకు ప్రతి వార్డులో దోమల మందులు పిచికారి చేయాలని కోరారు. కార్మికులు ఏలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే తాము పరిష్కరిస్తానన్నారు. మున్సిపాలిటీలో చెత్త సేకరణతో పాటు ప్రతినిత్యం కార్మికులు డ్రైనేజీలు శుభ్రపరచడం జరుగుతుందని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని చైర్మన్ స్వప్న సోమ నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. సతీష్ కుమార్ 8వ, వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ మృతి

**బాలాజీ దేవాలయ అభివృద్ధిలో కీలక పూజారి**

**రెండు రోజులపాటు బాలాజీ దేవాలయం మూసివేత**

మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 27 (వార్తా వేదిక సూర్య)



తెలంగాణ తిరుపతిగా పేరుందిన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధానార్చకులు ఆలయ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర అర్చకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం వి సౌందర్య శుక్రవారం మధ్యాహ్నం కన్ను మూశారు. చిలుకూరు బాలాజీ దేవాలయం గండిపేట చెరువు ఒడ్డున ఉండడంతో అప్పట్లో తాతలు ముత్తాతలు నుంచి తమిళనాడు నుంచి దేవాలయ అర్చక పూజారులుగా వెంకట రాఘవ చార్యులు కుమారుడైన సౌందర్య రాజన్ చిలుకూరు బాలాజీ దేవాలయంలో విచ్చేసి స్థిరపడ్డారు ఆలయ అభివృద్ధిలో ఎంతో కృషి చేస్తూ దినదిన అభివృద్ధిగా తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ తిరుపతిగా పేరు గావించిన సౌందర్యరాజన్ కన్నుమూయడంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రాంతాల ప్రజలు దిగ్భ్రాంతి గురయ్యారు. బాలాజీ దేవాలయ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి సేవలు గుర్తు చేసుకుంటూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ప్రధాన అర్చకులు దేవాలయ చైర్మన్ సౌందర్య రాజన్ దాదాపు 90 సంవత్సరాలు పూర్తి చేసుకుని కనుమయడంతో ఆలయ చుట్టుపక్కల వ్యాపారస్తులు అయ్యో పాపం అంటూ ఏడవ సాగారు. ప్రొఫెసర్ గా రాణించిన సౌందర్య రాజన్ అభివృద్ధిలో అందరితో కలిసి అభివృద్ధి దేయంగా కృషి చేశారని గుర్తు చేసుకుంటూ భక్తులు ద్రి బంతి చెందారు. తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధిలో గ్రామాలలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి ఎనలేని సేవ చేశారని భక్తులు గుర్తు చేసుకున్నారు ఆయన మృతి అందర్నీ కలిసివేసింది. మృతి చెందిన సౌందర్యరాజా అంత్యక్రియలు నేడు శనివారము జరగనున్నట్లు పలువురు పేర్కొన్నారు. సౌందర్య రాజన్ అంత్యక్రియలు జరిగేంతవరకు చిలుకూరు బాలాజీ దేవాలయం రెండు రోజుల పాటు మూసి ఉండడం జరుగుతుందని తెలిపారు.

# పాటిమట్లలో ప్రమాదకర మూల మలుపు ఓవర్ స్పీడ్‌తో చెట్టుకు కారు ఢీ

**నలుగురికి తీవ్ర గాయాలు**





మోత్కూరు, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య)

మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ప్రమాదకర మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో మోత్కూరు నుంచి ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి తిరుమలగిరి వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు (ఏపీ 09 సి. టి 4604 )పాటిమట్ల గ్రామంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. కారు ఓవర్ స్పీడ్‌లో ఉండటమే ప్రమాదానికి కారణమని వారు తెలిపారు.ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉండగా, అందరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. గాయపడ్డ నలుగురిలో ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదకర మూల మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు వేయాలని,రహదారి విస్తరణ చేపట్టాలని , తరచుగా జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





# మహేశ్వరం మండల అమీర్పేట్ గ్రామ బీజేపీ పార్టీకి భారీ షాక్

**ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేసిరిన**

**బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి**

**దేవాలయ కమిటీ అధ్యక్షుడు**

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం ఫిబ్రవరి 27 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం పరిధిలోని అమీర్పేట్ గ్రామ మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యులు పోతుల నర్సింగ్ పటేల్, మాజీ ఎంపీటీసీ పెంటల రాయప్ప, ఆధ్వర్యంలో, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ప్రోద్బలంతో మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కంటెస్టుడ్ సర్పంచ్, కరణ్ కోట్ నందీశ్వర్ , వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కరణ్ కోట్ మల్లికార్జున్ వార్డు సభ్యులు వర్కల సుధాకర్, కరన్ కోట్ కమల్ ప్రసాద్, కరణ్ కోట్ అశోక్ , వర్కల



ఆంజయ,కొత్త పల్లి రమణ, కరణ్ కోట్ జ్ఞానేశ్వర్, కరణ్ కోట్ పాండు, కరణ్ కోట్ దినాకర్, అనుప యాదయ్య, అనుప సామయ్య, దప్పు చెంద్రయ్య, మంచినీళ చంద్రబాబు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన .ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని మొదలు పెట్టలేదు..తెలంగాణ రాష్ట్రం రెండున్నర సంవత్సర కాలంలో అంధకారంలా మారిందని..బిజెపి పార్టీకి రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్లో మాత్రం గుండు సున్నా అని..కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకునే బిజెపి పార్టీని ప్రజలు నమ్మడం లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు నందీశ్వర్, మాట్లాడుతూ బిజెపి పార్టీ దగా మోసాలను పసిగట్టి ఆ పార్టీ నుంచి బయటికి రావడం జరిగిందని, అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి,చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై సబితమ్మ బాటలో గ్రామ అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ వార్డులను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలి

**ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

**నూతన మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ సోనియా దర్శన్**

**గరుగు రాజు ముదిరాజ్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు సన్మాన సభ..**

మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య)



రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ అనిత రెడ్డిలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పడడంతో గెలుపొందిన వార్డు సభ్యులకు చైర్మన్, వైస్ చైర్మన్ లకు సన్మాన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దుబ్బ సోనియా దర్శన్ గెల్పొందగా.. వైస్ చైర్మన్ గా చిలుకూరు గరుగు రాజు గెలుపొందారు. మిగతా 24 మంది వార్డు సభ్యులకు సన్మాన సభను ఏర్పాటు చేయగా సభ అధ్యక్షులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డిలు పాల్గొని వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీలలోని వార్డులను అభివృద్ధి చేయవలసిన బాధ్యత మీ అందరిదని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీకి ఇప్పటికే 15 కోట్లు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. దశల వారీగా అభివృద్ధి చేసుకునేందుకు మొయినాబాద్ నూతన మున్సిపాలిటీకి నిధులు ఇచ్చేందుకు దశాలవారీగా చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి తెలిపారు. పార్టీలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం చైర్మన్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గరుగు రాజులను సన్మానించిన అనంతరం వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొంతు రామ్మోహన్ రావు, భీంభరత్, గౌరి సతీష్, చంద్రరెడ్డి, దర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల మల్లేష్ యాదవ్, గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సదువు శ్రీలత రాంచందర్ ముదిరాజ్, గౌర అనసూయ నరసింహ, జగపతి బాబు, గునుగుర్తి సరిత కిరణ్, సన్వేల్లి అమరేందర్ రెడ్డి, చాకలి యాదగిరి, పల్లగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్, షాబాద్ కిషన్, బిల్లాపాటీ కవిత ఎల్లేష్, బేగంబీ, చెగురి అరుణ రామకృష్ణ గౌడ్, పాటీ పావని జగన్మోహన్ రెడ్డి, గీత వనజాక్షి, కర్రోల శ్రీధర్, ముదిగొండ ప్రభాకర్ యాదవ్, మద్యపాగ మహేష్, పడమటి మమతా మోహన్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవి

**సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులకు**

**"మిమి క్రాఫ్ట్స్" లో ఉచిత శిక్షణ**

దండు మల్కాపురం ( చౌటుప్పల్ మండలం):

భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, ఈ కలలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉన్నట్లు ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల లో దుస్తులు డిజైన్ల తయారీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మిమి క్రాఫ్ట్స్ లో గురువారం ఆయన ఉచితంగా స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ ప్రింటింగ్, బాతిక్ ప్రింటింగ్‌లలో శిక్షణ నిచ్చారు. భారతీయ హస్తకళలు ఎంతో గొప్పవని వివరించారు. పూర్వకాలం నాటి ప్రింటింగ్ పద్ధతులను నేటి తరానికి అనుగుణంగా మార్పులు చేసి ఫ్యాషన్ వస్త్రాలను రూపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని తెలిపారు. వస్త్రాలు దుస్తుల తయారీలో నిత్య నూతనంగా వ్యవహరించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజైన్లను దుస్తులను మార్పులు చేయాలని సూచనలు ఇచ్చారు. సామాజిక విజ్ఞాన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ పూజ మాట్లాడుతూ, తమ కళాశాలలో పాఠాలతో పాటు క్షేత్రస్థాయిలో కార్యశాలలు ప్రత్యక్ష శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. నైపుణ్యాన్ని పెంచుకుంటే ఫ్యాషన్ డిజైనర్లుగా ఇంటర్ ప్రెన్యూర్లుగా టీచింగ్ ప్యాకెల్టీలుగా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.





# కక్కిరేణి గ్రామంలో 180 మంది వైద్య పరీక్షలు...



(వార్తా వేదిక సూర్య,)

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో రామన్నపేట లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం కక్కిరేణి గ్రామంలో వైద్యులు 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయిన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ గాలయ్య బోయ, కార్యదర్శి డాక్టర్ వనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే కక్కిరేణి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించామని, 15 మంది యువకులు రక్తదానం చేశారన్నారు. క్లబ్బు సేవలను మరింత విస్తృతపరచడానికి సమయతమవుతున్నామని వారు తెలిపారు. నూల సిద్ధప్ప, సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, అనువర్ణా దేవి, గుత్త నరసింహారెడ్డి, బొడ్డు సురేందర్, గ్రామీణ యువత తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్ రద్దు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

**మాటూరి బాలరాజు డిమాండ్**



యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 27 వార్తా వేదిక సూర్య

అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్ర వారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని తుక్కా పురం గ్రామంలో ఎలకొండ బుచ్చి రెడ్డి ఇంటి వద్ద రైతు సంఘం గ్రామ మహాసభ నోముల మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరు అయిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడుతూ స్వేచ్ఛ వ్యాపారం వలన రైతాంగం తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోతారని వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతుందని ఆయన అన్నారు పత్తి, సోయా, మొక్కజొన్న, విదేశాల నుండి దిగుమతి అవుతే భారతదేశా రైతాంగం పండించిన పంటలు మద్దతు ధరలు రాక తీవ్రంగా నష్టపోతారని ఆయన అన్నారు అమెరికాలో మిగతా యూరప్ దేశాలలో వ్యవసారంగానికి అత్యధికంగా సబ్సిడీలు ఇస్తారని ,ఉత్పత్తి ఖర్చు తక్కువ అక్కడ ఉంటుందని అక్కడి నుండి భారతదేశానికి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అయితే మన దేశంలో పండించిన పంటలకు ధరలు లేక రైతాంగము నష్టపోతారని ఉదాహరణకు పత్తిపై భారతదేశం విధించే దిగుమతి సుంకాన్ని రద్దు చేయడం వలన విదేశాల నుండి పత్తి భారత్ కు దిగుమతి అవడం వలన భారతదేశ రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన కేంద్రాన్ని విమర్శించారు ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఈ చట్టం అమలు అయితే భారతదేశవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలు అధికమవుతాయని ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం లో రైతాంగానికి ఇస్తున్న ఉచిత విద్యుత్తు అందకుండా వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుందని దాని వలన ఆహార భద్రత పథకానికే తీవ్రమైన నష్టం కలుగుతుందని కాబట్టి విద్యుత్తు సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని అదేవిధంగా భారతదేశంలో విత్తన చట్టాలు ఉండంగా కొత్తగా విత్తన చట్టాన్ని తీసుకురావడం ఏంటని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే నూతన విత్తన చట్టాన్ని రద్దు చేసుకోవాలని పాత చట్టాల్లోని లొసుగులను తొలగించి ,కల్తీ విత్తనాలు అమ్మిన కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ఆరు గారెంటీలో తో పాటు మిగతా హామీలను అమలు చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున రైతాంగ ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఇప్పటికీ రైతు భరోసా రైతులకు ఇవ్వకపోవడంతో రైతాంగం ఎదురుచూస్తున్నారని తక్షణమే రైతు భరోసా రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి యూరియా బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని ఈ యాప్ వలన రైతాంగం తీవ్రమైనటువంటి ఇబ్బందులు గురవుతున్నారని అవసరమైన రైతులకు యూరియా అందకుండా ఉంటుందని ప్రైవేటు వ్యాపారస్తులతో అధిక రేటుకు కొనుగోలు చేయాల్సి వస్తుందని కాబట్టి యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే రైతాంగానికి అవసరమైన యూరియాను ఇవ్వాలని యాసంగిలో ముందస్తుగాప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్టపరిహారం అందివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు అనంతరం నూతన రైతు సంఘం గ్రామ అధ్యక్షులుగా గుండెబోయిన దానయ్య, ఉపాధ్యక్షులుగా రాసాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా నోముల మహేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా రాసాల మల్లేష్, మర్రి నరేందర్ రెడ్డి, వల్లపు పర్వతాలు, జనగాం అశోక్, కోశాధికారిగా రాసాల వెంకటేశం ఎన్నికయ్యారరు. ఇంకా ఈ మహాసభలో మాకోలు యాదయ్య వల్లపు కొండయ్య జిల్లా సత్తయ్య దండ బోయిన పాండు వీరబోయిన నరసింహ కడారి వెంకటేశం రత్నపురం పాండు వెలకొండ సుధాకర్ రెడ్డి గుండెబోయిన దానయ్య రాసాల మహేష్ రాసాల శ్రీశైలం మర్రి నరేందర్ రెడ్డి కంబాల నరసింహ రత్నపురం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకరి రక్తం మరొక్కరికి ప్రాణదానం

**ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు**



మహేశ్వరం ఫిబ్రవరి 27 వార్త వేదిక సూర్య

రక్తదానం మరొక్కరి ప్రాణాన్ని నిలుపుతుందని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అప్పారావు నాయుడు అన్నారు. ఘట్కేసర్ డివిజన్ పరిధిలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగం, స్ఫూర్తి ఆర్గనైజేషన్ సంయుక్తంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాదు జూబ్లీ హిల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని శుక్రవారం స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, లయన్స్ క్లబ్ జోనల్ హెడ్ ధర్మారెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంతకు మందు ఆర్గనైజేషన్ ఉపా ధ్యక్షుడు పద్మారావు మాట్లాడుతూ ప్రాణాపాయ సమయంలో రక్తం అందక ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, యువత రక్తదానానికి ముందుకువచ్చి తము రక్తదానం చేస్తూ మరింత మందిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. శ్రీలత, ఎన్ ఎస్ ఎస్ విభాగం కో ఆర్డినేటర్లు ప్రవలిక, ప్రత్యుష, పూజ శ్రీ, హరిత అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు కేంద్ర ప్రభుత్వం చికిత్స నిమిత్తం రూ. 1,50,000లు

**బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లిన వ్యక్తులకు 25వేల సహాయం**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్**

పెద్దపల్లి ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు కేంద్ర ప్రభుత్వం చికిత్స నిమిత్తం రూ. 1,50,000 వైద్య ఖర్చులతో పాటు బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లిన వ్యక్తులకు 25వేల సహాయాన్ని అందిస్తుందని రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో లారీలు, స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన అవసరమైన వారికి అద్దాలను ఎసిపి పంపిణీ చేశారు. అంతేకాకుండా బిపి, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన మందులను అందించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రిలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేస్తామని పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు నియంత్రణలోకి వస్తాయని తెలియజేశారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో వారం రోజులపాటు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకారం అందరూ హెల్మెట్ ధరించడంతో పాటు తద్వారా కుటుంబానికి ఆధారం అవుతారని చెప్పారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్: తలసాని

సికింద్రాబాద్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం బేగంపేట లోని పాటిగడ్డ లో బిఆర్ఎస్ నాయకులు నరసింహ నాని ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం లు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరీ, సోదరులు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు చేపట్టిన వారికి కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందును ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

## కాటేదాన్‌లో వైభవంగా శ్రీ శ్యామ్ మిత్ర మండల్ నిషాన్ యాత్ర

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ**

**ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్ పరిధిలో శ్రీ శ్యామ్ మిత్ర మండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిషాన్ యాత్ర శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కాటేదాన్ నుండి శివరాంపల్లిలోని రాందేవ్ బాబా దేవాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు. కాటేదాన్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఆయనకు స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నిషాన్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల్ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ రాందేవ్ బాబా కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,సీనియర్ నాయకులు దత్తు భాయ్, రాహుల్, భాస్కర్,మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడిగే జనార్ధన్,నాయకులు నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామారావు, రమేష్ రెడ్డి,కిరణ్, పోపట్, శేఖర్, రాంబాబు, రమేష్, సచిన్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ సర్పంచ్‌లకు అధికార పార్టీ నిధులు మంజూరు చేయడం లేదు

**గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు...**

**వివక్ష చూపుతున్నారని విమర్శ...!**

**వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి**

**గ్రామాల అభివృద్ధికి సహకరించాలి**

**సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి**





ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం గ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో అధికార ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు నిధుల మంజూరులో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. నిధుల నిలిపివేత: గ్రామాల్లో మురుగు కాల్వలు, సిసి రోడ్లు మరియు మంచినీటి సౌకర్యాల కోసం గతంలో మంజూరైన నిధులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం లేదని సోమిరెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కుంటుబాటు: నిధులు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం కూడా కష్టతరంగా మారిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రాజకీయ వివక్ష: కేవలం రాజకీయ కారణాలతోనే బీఆర్ఎస్ సర్పంచ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలను విస్మరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నమ్మి ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. కానీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మమ్మల్ని ఉత్సవ విగ్రహాలుగా మారుస్తోంది.బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచ్‌లకు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విషయంలో మొండిచేయి చూపుతోందనే ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోరు సర్పంచ్‌ల నిధుల మంజూరు వద్దకు వచ్చి ఆగిపోయింది. బిఆర్ఎస్ సానుభూతిపరులు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాలకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచిన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఎస్డిఎఫ్ వేగంగా అందుతుండగా, బిఆర్ఎస్ గెలిచిన గ్రామాల్లో ఫైళ్లు పెండింగ్‌లో పెడుతున్నారు.డ్రైనేజీలు, సిసి రోడ్లు, వీధి దీపాల వంటి అత్యవసర పనులకు కూడా నిధులు రాకపోవడంతో నూతన సర్పంచ్‌లు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నామని,గెలిచిన ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దామనుకుంటే, రూపాయి నిధులు రావడం లేదు. అధికార ఎమ్మెల్యే, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం ఉండటం లేదు. కేవలం బిఆర్ఎస్ ముద్ర ఉండటమే మాకు శాపంగా మారింది".ఏది ఏమైనా, అధికార – ప్రతిపక్షాల మధ్య సాగుతున్న ఈ 'నిధుల' పోరులో సామాన్య గ్రామస్థులు అభివృద్ధికి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.అభివృద్ధికి పార్టీల రంగు పులమడం సరికాదు. వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పరిగిలో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ

వికారాబాద్,ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

పరిగిలో మీ భద్రతే– మా బాధ్యత పేరుతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. బాహార్పేట్ చౌరస్తా నుండి శారదా గార్డెన్ వరకు పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని... ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ పలు సూచనలు చేశారు. డ్రైవర్లకు కంటి పరిక్షలు నిర్వహించి, పోలీసులకు హెలిమెట్లు పంపిణీ చేశారు. హెలిమెట్ లేక మొన్నటికి మొన్న కోడంగల్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగి సుల్తాన్ పూర్ గ్రామ వ్యక్తి మృతి చెందాడని అందరికీ గుర్తు చేశారు.తల్లితండ్రులు మైనర్లైన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సూచించారు.

## ప్రేమ వివాహం నేపధ్యంలో ప్రియుడిపై కత్తి దాడి

**తీవ్రగాయాలపాలయిన యువకుడు**

హైదరాబాద్ , ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :

చెల్లిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడన్న కోపంతో యువకుడి పై యువతి అన్నలు దాడి చేసారు. నేరెడ్మెట్కు చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంత కాలంగా ప్రేమించుకున్నారు. మూడు రోజుల క్రితం యువతిని అజయ్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. విషయం తెలిసి యువతికి కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. బుధవారం యువతి మొబైల్ నుండి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్కి మెసేజ్ యువతి సోదరుడు చేసాడు. తనను తాను ప్రియురాలే పిలిచిందని అజయ్ వెళ్లాడు. రామలింగంపల్లి గ్రామ శివార్లలోకి రాగానే అజయ్ పై విచక్షణా రహితంగా దాడి చేసారు. అజయ్ కళ్లలో కారం చల్లి కత్తులతో యువతి సోదరుడు, అతని స్నేహితులు దాడి చేసారు. అజయ్ పై 14 సార్లు కత్తితో దాడి జరిగింది. అపాస్మరక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వాళ్లంతా వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అజయ్ ని గాంధీకి తరలించారు.



## రోడ్డు భద్రతపై రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" రెండో దశ ప్రచారంలో భాగంగా, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం లక్ష్మిగూడ ప్రాంతంలో భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ సి. హెచ్. రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలన్నదే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రాణనష్టం, అతివేగం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు. లేన్ డిసిప్లిన్ (లేనే డ్రైవింగ్) పాటించడం, సురక్షితంగా ఓవర్‌టేక్ చేయడం మరియు డిఫెన్సివ్ డ్రైవింగ్ మెళకువలను వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన 25 మంది సిబ్బంది పాల్గొని, వాహనదారులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ రోడ్డు భద్రతపై చైతన్యం నింపారు. ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్ హెచ్ ఓ రాజు కోరారు.

## పాతబస్తీలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఓవైసీ కాలేజీని మాత్రం హైడ్రా ఎందుకు కూల్చడం లేదు?

**రేవంతుద్దీన్, అక్బరుద్దీన్ ఇద్దరూ దోస్తులే..**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు**

హైదరాబాద్ , ఫిబ్రవరి 27 (వార్త వేదిక సూర్య) :

ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో డాక్టర్ అనూప్ గారు తమ అనుచర బృందంతో కలిసి పెద్దఎత్తున బిజెపిలో చేరారు. సామాజిక స్పృహతో సేవలందిస్తున్న వారిని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పార్టీలోకి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మేధావులు, విద్యావంతులు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు. బిజెపి సిద్ధాంతం, దేశాభివృద్ధిపై మా దృష్టి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం. ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన, పారదర్శక పాలన, పనితీరుపై దేశవ్యాప్తంగా ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. అందుకే వరుసగా వివిధ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాలు సాధిస్తోంది. అదే సరళి ఇప్పుడు తెలంగాణలో కూడా మొదలైంది. ముఖ్యంగా యువత ఇతర పార్టీల నుంచి బిజెపిలో చేరుతోంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ ముస్లింల వ్యతిరేకులు అంటూ అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు నాటకంలో భాగంగా చేసి చిల్లర రాజకీయ వ్యాఖ్యలే తప్ప మరొకటి కాదన్నారు..గతంలో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి స్వయంగా "కాంగ్రెస్ ఈజ్ ముస్లిం, ముస్లిం ఈజ్ కాంగ్రెస్" అని బహిరంగంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అని కూడా ప్రకటించారు. ఇది వారి రాజకీయ దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తోంది. మజ్లిస్ పార్టీ కాంగ్రెస్‌తో అంటకాగుతోందన్న విషయం ప్రజలకు అర్థమవడంతో, ఆ భయంతోనే రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్‌తో మాట్లాడి ఇలాంటి వ్యాఖ్యలు చేయించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి ఇద్దరూ దోస్తులే. ఎప్పుడూ కలిసే ఉంటారు. బయట మాత్రం నాటకాలు ఆడుతూ, అక్బరుద్దీన్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన కాంగ్రెస్‌కు గానీ, సీఎంకు గానీ నిజంగా వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఇద్దరి మధ్య పక్కా అండర్‌స్టాండింగ్ ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌కు కొమ్ముకాస్తోందని విమర్శించారు. కాంగ్రెస్–మజ్లిస్ పార్టీల మతపరమైన రాజకీయాలు ప్రజలకు ఇప్పుడు పూర్తిగా అర్థమయ్యాయి. ఈ కారణంగానే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తమకు నష్టం జరుగుతుందన్న భయంతో సీఎం రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్ చేత ఈ వ్యాఖ్యలు చేయించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్–కాంగ్రెస్–ఎంఐఎం పార్టీలు కలిసి బిజెపి గెలుపును అడ్డుకునే ప్రయత్నం చేశాయి. అదే వ్యూహంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీని గెలవనీయొద్దన్న ఉద్దేశంతోనే ఈ డ్రామా రాజకీయాలు చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి చేతిలో గడ్డపార పట్టుకుని పేద ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చారు. కానీ పాతబస్తీలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఓవైసీ కాలేజీని మాత్రం హైడ్రా ఎందుకు కూల్చడం లేదు? ఇది స్పష్టమైన వివక్ష.ఎంఐఎం–కాంగ్రెస్ పార్టీలు మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. రేవంతుద్దీన్, అక్బరుద్దీన్ ఇద్దరూ దోస్తులే. హైదరాబాద్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఆ నగరాన్ని కబ్జా పెట్టేందుకే ఈ రాజకీయ నాటకాలు. అందుకే హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

## విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం "అర్రైవ్ అలైవ్" కార్యక్రమం

**రోడ్డు ప్రమాదాల నివారణకు యువత ముందుకు రావాలి**

**ఎస్పీ డి.జానకి సూచనలు**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27(వార్త వేదిక సూర్య):

అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్నగర్ పట్టణంలోని ఏం.వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే ప్రమాదాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఇటీవల మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల చిత్రాలను ప్రదర్శించి, వాటిలో జరిగిన తప్పిదాలు, నిర్లక్ష్యాలను విశ్లేషిస్తూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని ఎస్పీ స్పష్టం చేశారు. ఒక రోడ్డు ప్రమాదం జరిగితే కేవలం ప్రమాదానికి కారణమైన వ్యక్తి మాత్రమే కాదు, బాధితుడి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. యువతలో ఈ వయసులో బైక్లు, కార్లు నడపడం థ్రిల్గా అనిపించినప్పటికీ సరైన అవగాహన లేకుండా, భద్రతా చర్యలు తీసుకోకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. మన ప్రాణాలే కాకుండా ఎదుటివారి ప్రాణాలు కూడా విలువైనవని, ఒక చిన్న నిర్లక్ష్యం రెండు కుటుంబాలను శాశ్వత దుఃఖంలో ముంచవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 273
యాదాద్రి భువనగిరి శనివారం ఫిబ్రవరి 28, 2026




# విష్ణు విన్యాసం–రొటీన్ కాన్సెప్ట్ కానీ ఎంటర్టైన్ చేస్తుంది

**విడుదల తేదీ: ఫిబ్రవరి 27, 2026**
**నటీనటులు : శ్రీవిష్ణు, నయన్ సారిక, గోపరాజు రమణ రాజు, బ్రహ్మాజీ, మురళీ శర్మ, సత్య తదితరులు**
**దర్శకుడు : ఎదునాథ్ మారుతీ రావు**
**నిర్మాత : సుమంత్ నాయుడు జి**
**సంగీత దర్శకుడు : రధన్**
**సినిమాటోగ్రాఫర్ : సాయి శ్రీరామ్**
**ఎడిటర్ : కార్తికేయన్ రోహిణి**

మన టాలీవుడ్ కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే విష్ణు విన్యాసం. కామెడీ ప్రధానంగా వచ్చిన ఈ సినిమా ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేసిందో లేదో చూద్దాం రండి.

### కథ:

తన జీవితంలో జాతకం, వాస్తు లాంటి పట్టింపులు పెట్టుకొని పెళ్లి కోసం ఎదురు చూసే ఓ జూనియర్ లెక్చరర్ గా పని చేస్తాడు విష్ణు (శ్రీవిష్ణు). కానీ ఇంకోపక్క తన జాతకంలో రెండు పెళ్లిళ్ల దోషం ఉందని పెళ్లి కాక జీవితంలో అవమానాలు ఎదుర్కొంటుంది మనీషా (నయన్ సారిక). మరి ఇలాంటి ఇద్దరి మధ్య ప్రేమ కుదిరితే ఎలా ఉంటుంది? ఇంతకీ ఆమె జాతకంలో ఉన్న దోషం వల్ల కలిగే నష్టం ఏంటి? అది నిజమా కాదా? చివరికి వీరి ప్రేమ కథ పెళ్లి వరకు వెళ్లిందా లేదా? వెళ్తే ఎలా ముగిసింది అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి.

### ప్లస్ పాయింట్స్:

ఈ చిత్రంలో బిగ్గెస్ట్ ప్లస్ మాత్రం శ్రీవిష్ణు అనే చెప్పాలి. తన పెర్ఫార్మన్స్ కామెడీ టైమింగ్ తో తను సినిమాని తన భుజాలపై తీసుకెళ్లాడు. దాదాపు తనపై కామెడి సీన్స్ అన్నీ మంచి హిలేరియస్ గా అనిపిస్తాయి. తన కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అనే ట్యాగ్ కి ఈ సినిమాలో కూడా తాను న్యాయం చేశాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే హీరోయిన్ నయన్ సారిక కూడా ఈ సినిమాలో బాగుంది. డీసెంట్ లుక్స్ అలానే గ్లామర్ సీన్స్ లో కూడా ఆమె బాగుంది. శ్రీవిష్ణుతో సీన్స్ లో కూడా వీరి కెమిస్ట్రీ బాగుంది. అలానే వీరిద్దరి నడుమ ప్రీక్లైమాక్స్ లో రివీల్ అయ్యే లవ్ ట్రాక్ కూడా ఇంప్రెస్ చేస్తుంది. ఒకరినొకరు నిజంగా ప్రేమించుకుంటే వారు తమ ప్రియమైన వారి కోసం ఎంతవరకు వెళ్తారు అనే పాయింట్ ఇక్కడ బాగుంది. అలాగే ఒకింత ఎమోషనల్ గా కూడా నడిపించడం ఓకే అనిపిస్తుంది. మెయిన్ లీడ్ తో పాటుగా కమెడియన్ సత్య మంచి నవ్వులు పూయించాడు. తనతో పాటుగా గోపరాజు రమణ రాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మురళీ శర్మ, బ్రహ్మాజీ, సత్యం రాజేష్ తదితరులు తమ పాత్రల్లో సెట్ అయ్యి బాగా చేశారు.

### మైనస్ పాయింట్స్:

ఈ సినిమాలో మంచి ఎంటర్టైన్మెంట్ అనేది పక్కన పెడితే మిగతా కాన్సెప్ట్ మరియు కథనం చాలా రొటీన్ ఫీల్స్ ని కలిగిస్తాయి. ఇది వరకే వచ్చిన పలు సినిమాల్లో కాన్సెప్ట్ నే తీసుకొని దానికి శ్రీవిష్ణు మార్క్ ఎంటర్టైన్మెంట్ ని యాడ్ చేయడం కొంచెం సేఫ్ అయ్యింది కానీ లేకపోతే ఈ సినిమా మరింత రెగ్యులర్ డ్రామాగా మిగిలిపోయేది. హీరోయిన్ బ్యాక్ స్టోరీ అందులో డెప్త్ ఆస్తుల కోసం ఆమెని పెంచడం లాంటివి అనాది కాలం నుంచి వస్తున్న కాన్సెప్ట్ లు.. ఒక రచ్చ, యమదొంగ ఒక టైంలో రాధే శ్యామ్ లాంటి సినిమాలు కూడా ఇందులో గుర్తొస్తాయి. అలానే హీరో, హీరోయిన్ కి మొదటి పరిచయ సన్నివేశం ఇవన్నీ చాలా రొటీన్ గానే ఉంటాయి. ఇక ఫస్టాఫ్ తో పోలిస్తే సెకండాఫ్ కొంచెం సాగదీత ఫీల్ కలిగిస్తుంది. అక్కడక్కడా కామెడీ సీన్స్ కొంచెం ఓవర్ గా అనిపిస్తాయి. అలా ప్రీ క్లైమాక్స్ కి వెళ్లే వరకు కొంచెం డ్రాగ్ చేసిన ఫీలింగ్ కలుగుతుంది.

### సాంకేతిక వర్గం:

ఈ సినిమాలో నిర్మాణ విలువలు ఓకే అని చెప్పొచ్చు. చిన్న చిన్న సీన్స్ లో కూడా వి ఎఫ్ ఎక్స్ పెట్టేసారు. అవి నాచురల్ గా లేవు. రధన్ సంగీతం తన రేంజ్ లో లేదు. చాలా బిలో యావరేజ్ గా ఉంది. సాయి శ్రీరామ్ కెమెరా వర్క్ డీసెంట్ గా ఉంది. కార్తికేయన్ రోహిణి ఎడిటింగ్ కూడా బాగానే కానీ సెకండాఫ్ లో ఇంకొంచెం టైట్ గా చేయాల్సింది. ఇక కొత్త దర్శకుడు ఎదునాథ్ మారుతీ రావు విషయానికి వస్తే.. తను శ్రీవిష్ణు లాంటి హీరోని పెట్టుకొని ఎలా ఎంటర్టైన్ చేయాలో అందుకు ఏమాత్రం తగ్గకుండా ఎంటర్టైన్మెంట్ అందించారు. కానీ ఇదే క్రమంలో బలమైన కథ కథనాలు డిజైన్ చేసుకోలేదు. చాలా రొటీన్ లైన్, అండ్ సీన్స్ తో సినిమా నడిపించేసారు. వీటితో ఈ సినిమా ఆ పార్ట్ వరకు కొంచెం డల్ గా అనిపిస్తుంది. కానీ తను డిజైన్ చేసుకున్న లవ్ ట్రాక్ ఇంకా ఎమోషనల్ పార్ట్ మాత్రం వర్క్ అయ్యాయి కదిలిస్తాయి. ఓవరాల్ గా తన వర్క్ ఓకే అనుకోవచ్చు.

### తీర్పు:

ఇక మొత్తంగా చూసుకున్నట్లైతే ఈ 'విష్ణు విన్యాసం'లో శ్రీవిష్ణు తన కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అనే ట్యాగ్ కి తగ్గట్టే సాలిడ్ పెర్ఫార్మన్స్ తో ఎంటర్టైన్ చేస్తాడు. అలాగే ఇందులో దాదాపు కామెడీ సీన్స్ అన్ని వర్కవుట్ అయ్యాయి. అలానే ప్రీ క్లైమాక్స్ నుంచి సినిమా కొంచెం పికప్ అయ్యింది. కాకపోతే కొంచెం సాగదీతగా అనిపించే సెకండాఫ్, రొటీన్ కాన్సెప్ట్, కథనాలు ఇందులో బలహీనంగా అనిపించాయి. వీటిని పక్కన పెట్టి కేవలం ఒక శ్రీవిష్ణు ఎంటర్టైనర్ మాత్రం కావాలి అనుకుంటే ఇది ఓకే అనిపిస్తుంది.

## హాట్ పోస్టర్‌తో 'టాక్సిక్' ఫస్ట్ సింగిల్‌కి డేట్ ఫిక్స్!

**కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా కియారా అద్వానీ, నయనతార** అలాగే రుక్మిణి వసంత్ ఇంకా బాలీవుడ్ హీరోయిన్స్ కలయికలో దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కించిన సాలిడ్ యాక్షన్ చిత్రమే "టాక్సిక్". మంచి అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా సినిమా విడుదలకి కొన్ని వారాలు మాత్రమే మిగిలి ఉన్న సమయంలో ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేయడానికి డేట్ ఫిక్స్ చేశారు. తబాహి అంటూ సాగే ఈ సాంగ్ ని మేకర్స్ ఈ మార్చ్ 2న వదులుతున్నట్టు కన్ఫర్మ్ చేశారు. ఇక దీనిపై వదిలిన హాట్ పోస్టర్ కూడా వదిలారు. ఇందులో షర్ట్ లెస్ గా యష్ కనిపిస్తుంటే హీరోయిన్ కియారా తన బిగి కౌగిలిలో కనిపిస్తుంది. దీనితో ఈ క్రేజీ పోస్టర్ ని అభిమానులు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా కే వి ఎన్ ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహించారు. అలాగే ఈ చిత్రాన్ని మేకర్స్ మార్చ్ 19న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ చేస్తున్నారు.







## 'ఓజి' డిస్ట్రిబ్యూటర్‌కి 'పెద్ది' ఓవర్సీస్ హక్కులు!

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ ఓ తెరకెక్కిస్తున్న సాలిడ్ స్పోర్ట్స్ డ్రామా చిత్రమే "పెద్ది". భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు దాదాపు 80 శాతం పూర్తయ్యి మిగతా షూట్ కూడా శరవేగంగా పూర్తి చేసుకుంటుంది. అయితే ఈ సినిమా ఓవర్సీస్ డీల్ పై ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చేసింది. ఈ చిత్రాన్ని నార్త్ అమెరికాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ వారు సొంతం చేసుకున్నారు. రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి ని వీరే డిస్ట్రిబ్యూషన్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పెద్ది తో రాబోతున్నారు. మరి ఈ సినిమాకి ఎలాంటి ప్లానింగ్, అక్కడ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ సినిమాకి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా వృద్ధి సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే పాన్ ఇండియా లెవెల్లో ఈ సినిమా ఏప్రిల్ 30న గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుంది.




## D/o ప్రసాద్ రావు: కనబడుటలేదు జీ5లో తెలుగు క్రైమ్ థ్రిల్లర్ సిరీస్

**ఓటీటీ వేదిక : జీ౫**
**ఓటీటీ స్ట్రీమింగ్ తేదీ : ఫిబ్రవరి ౨౬, ౨౦౨౬**
**నటీనటులు : రాజీవ్ కనకాల, వసంతిక, ఉదయభాను, గాయత్రి భార్గవి, హిమబిందు తదితరులు**
**దర్శకత్వం : కృష్ణ పోలూరు**
**నిర్మాత : కె.వి.శ్రీరామ్**
**సంగీతం : శ్రీరామ్ మద్దూరి**
**సినిమాటోగ్రఫీ : రామ్ కె మహేష్**
**ఎడిటింగ్ : చంద్రశేఖర్ జి.వి**

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక లీడ్ రోల్స్‌లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'D/o ప్రసాద్ రావు : కనబడుటలేదు' జీ5లో స్ట్రీమింగ్‌కు వచ్చింది. మరి ఈ వెబ్ సిరీస్ ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో ఈ రివ్యూలో చూద్దాం.

**కథ :** చిత్తూరు జిల్లాకు చెందిన ప్రసాద్ రావు(రాజీవ్ కనకాల) ఓ కిరాణా కొట్టుతో జీవనం సాగిస్తుంటాడు. ఆయనకు స్వాతి(వసంతిక) అనే కూతురు ఉంటుంది. తమ కుటుంబంలో డిగ్రీ చేసిన తొలి వ్యక్తిగా స్వాతి నిలుస్తుంది. ఆమెకు హైదరాబాద్‌లో ఉద్యోగం రావడంతో తొలుత ప్రసాద్ రావు వెళ్లొద్దని అంటాడు. కానీ కుటుంబ సభ్యుల కోరికతో ఆయన అందుకు అంగీకరిస్తాడు. స్వాతితో హైదరాబాద్ వెళ్లి ఆమెకు ఓ హాస్టల్‌లో జాయిన్ చేయిస్తాడు. ఒక నెల రోజుల తర్వాత స్వాతి కనిపించకుండా పోతుంది. మీడియాలో ఈ వార్త సెన్సేషన్‌గా మారుతుంది. పోలీసులు ఈ మిస్సింగ్ కేసును ఎలా ట్రాక్ చేశారనేది ఈ సిరీస్ కథ.

**ప్లస్ పాయింట్స్ :** ఈ వెబ్ సిరీస్ ద్వారా ఒక ముఖ్యమైన అంశాన్ని ప్రేక్షకులకు చూపెట్టాలని మేకర్స్ ప్రయత్నించారు. ఆడపిల్లలను ఎలా పెంచాలి, వారితో తల్లిదండ్రులు ఎలా ప్రవర్తించాలి అనే అంశాలను నిశితంగా చూపెట్టారు. అయితే, వారు చెప్పాలనుకున్న మెసేజ్ పూర్తిస్థాయిలో ప్రేక్షకుల్లోకి వెళ్లకపోయినా, ఇలాంటి పాయింట్‌ను వారు అడ్రెస్ చేయడం మెచ్చుకోదగ్గ అంశం. ఇక రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక తమ పర్ఫార్మెన్స్‌లతో ఆకట్టుకుంటారు. రాజీవ్ కనకాల లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషిస్తారు. అయితే, ఈ వెబ్ సిరీస్‌లో ఆయన స్క్రీన్ టైమ్ తక్కువగా ఉన్నప్పటికీ, ఆయన సాలిడ్ ఇంపాక్ట్ చూపెట్టారు. #90s ఫేం వసంతిక తన పాత్రలో ఇంప్రెస్ చేస్తుంది. ప్రముఖ యాంకర్ ఉదయభాను చాలా రోజుల తర్వాత ఓ చక్కటి పాత్రతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆమె తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మెప్పిస్తుంది. ఈ సిరీస్‌లో కొన్ని సీన్స్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తాయి.

**మైనస్ పాయింట్స్ :** ఈ సిరీస్‌లో విలన్ పాత్ర తొలుత బలంగా ఉన్నట్లు అనిపించినా, దాని ముగింపు మాత్రం ఆకట్టుకునే విధంగా లేదు. ఈ పాత్రను సరిగ్గా రాసుకోలేదు అన్నట్లుగా ఉంటుంది. విలన్ పాత్రను ఇంకాస్త ఎలివేట్ చేస్తూ, మరికొన్ని సీన్స్ పెట్టి ఉంటే ప్రేక్షకులు ఇంప్రెస్ అయ్యేవారు. చివరి ఎపిసోడ్‌లోనే చాలా విషయాలను రివీల్ చేయడం పెద్దగా వర్కవుట్ కాలేదని చెప్పాలి. ఒకేసారి ఇన్ని రివీల్స్ పెట్టడంతో ప్రేక్షకులు డిస్‌కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇన్వెస్టిగేషన్ పోర్షన్ సీన్స్ ఇంకాస్త పవర్‌ఫుల్‌గా రాసుకోవాల్సింది. చాలా రొటీన్‌గా ఇన్వెస్టిగేషన్ సాగినట్లు ప్రేక్షకులకు అనిపిస్తుంది. కొన్ని చోట్ల లాజిక్ కూడా మిస్ అయినట్లు అనిపిస్తుంది. ఒక చోట ఉదయభాను చెప్పిన డైలాగ్‌ను ఆమెనే ఫాలో కాకపోవడం మెప్పించదు.

**సాంకేతిక విభాగం :** దర్శకుడు కృష్ణ పోలూరు ఒక చక్కటి పాయింట్‌ను ఎంచుకున్నా, కథనంపై ఇంకాస్త ఫోకస్ పెట్టి ఉండాల్సింది. కొన్ని సీన్స్ మినహా ఈ సిరీస్‌లోని కంటెంట్ ప్రేక్షకులను పెద్దగా మెప్పించదు. ఇన్వెస్టిగేషన్ పోర్షన్ సీన్స్, విలన్ పాత్ర ముగింపు వంటి అంశాలపై మరింత ఫోకస్ పెట్టాల్సింది. రామ్ కె మహేష్ సినిమాటోగ్రఫీ, శ్రీరామ్ మద్దూరి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు తగ్గట్టుగా నీట్‌గా ఉన్నాయి. ఎడిటింగ్ వర్క్ పర్వాలేదనిపిస్తుంది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

**తీర్పు:** ఓవరాల్‌గా చూస్తే 'D/o ప్రసాద్ రావు : కనబడుటలేదు' వెబ్ సిరీస్ ఒక క్రైమ్ థ్రిల్లర్‌గా కొంతవరకే మెప్పించిందని చెప్పాలి. ఒక చక్కటి మెసేజ్ ఉన్నా, ఈ సిరీస్ ఎగ్జిక్యూషన్ ఆకట్టుకోదు. రాజీవ్ కనకాల, వసంతిక, ఉదయభాను తమ పర్ఫార్మెన్స్‌లతో ఆకట్టుకుంటారు. ఇన్వెస్టిగేషన్ సీన్స్, కొన్ని కీలక సన్నివేశాలను హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకోదు. క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లను ఇష్టపడేవారు ఈ వెబ్ సిరీస్‌ను తక్కువ

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**